# తృప్తి

అడల్ట్స్ ఓన్లీ కథ!

సి. ఎస్. చంద్రశేఖర్


శనివారం సాయంత్రం హోటల్ అలకాపురి రూఫ్ గార్డెన్స్‌లో కూర్చుని ఉన్నారు రోహన్, వినయ్, హరీష్, గిరిధర్. బాల్యం నుంచీ ప్రతి శనివారం అక్కడ కలుసుకొని కాసేపు కబుర్లు చెప్పుకోవడం వారికి అలవాటు.

''ఈరోజు నర్మద నాతో మాట్లాడింది'' అన్నాడు వినయ్ కాఫీ త్రాగటం పూర్తి చేశాక.

''ఆమె మీ ఆఫీసులో చేరి నెలరోజుల పైనే అయిందిగా. ఇన్ని రోజులకా నీతో మాట్లాడ్డం'' అన్నాడు రోహన్.

''మాట్లాడ్డం అంటే క్లోజ్‌గా మాట్లాడ్డం అని. నువ్వు వాణ్ణి చెప్ప నివ్వు'' అని రోహన్‌తో అని ''నువ్వు చెప్పురా ఏం జరిగిందో'' అన్నాడు హరీష్ కుతూహలంగా వినయ్ వైపు చూస్తూ.

''ఈరోజు ఆఫీసులో అందరూ వెళ్ళిపోయాక నా గదిలోకి వచ్చి పిచ్చాపాటీ మాట్లాడుతూ కూర్చుంది. మధ్యలో ఆమె భర్త ప్రస్తావన వచ్చి ఏడ్చింది. నేను ఆమె భుజంపై చేయి వేసి ఓదార్చాను. ఆమె చెయ్యి తియ్యమని చెప్పలేదు.



నా చేతిని గట్టిగా పట్టుకొని కూర్చుంది. తర్వాత వెళ్ళి వస్తానని చెప్పింది. 'నేనూ రానా' అంటే 'వీలు చూసుకొని ఓ ఆదివారం రండి' అని వెళ్ళిపోయింది.''

''కంగ్రాట్యులేషన్స్. అసాధ్యుడివి నువ్వు'' అన్నాడు గిరిధర్.

''ఇంతకూ నర్మద అందంగా ఉంటుందా?'' హరీష్ ప్రశ్నించాడు.

''అందంగా లేకుంటే నేను ఆసక్తి చూపిస్తానా? నర్మదను ఒకసారి చూస్తే చూపు మరల్చాలనిపించదు. మంచి ఎత్తు, ఎత్తుకు తగ్గ లావు. ఆమె భర్త ఆర్మీలో ఆఫీసర్‌గా ఉండేవాడు. కార్గిల్ వార్‌లో చనిపోయాడు. పదేళ్ళ కూతురుంది ఆమెకు. అయితే అంత పెద్ద కూతురికి తల్లని ఆమెను చూసిన వాళ్ళెవరూ అనుకోరు'' వినయ్ చెప్పే విధానం చూస్తే అతను కళ్ళముందు నర్మదను ఊహించుకొంటూ తన్మయత్వంతో చెబుతున్నాడనిపించింది రోహన్‌కు.

''ఆమె ఎక్కడుంటూంది?'' హరీష్ అడిగాడు.

''బృందావనంలో ఓ ఫ్లాట్ కొని అందులో ఉంటూంది. అడ్రస్ యింకా అడగలేదు''

''మరి రేపు ఆమె ఇంటికి వెళ్ళవా?'' గిరి అడిగాడు.

''ఈరోజు పిలిచి రేపు వెళ్ళిపోతే ఏం బావుంటుంది. స్లో అండ్ స్టడీ విన్స్ ది రేస్ పద్ధతిని నమ్ముతాను నేను''

''అయితే యికపై ప్రతి శనివారం మాకు ఎన్నెన్నో విశేషాలు చెబుతూ ఉంటావన్నమాట'' అన్నాడు గిరి.

''నా సంగతి సరే. నువ్వు మీ ప్రక్కింటి పంకజాక్షినో, వెనకింటి వనజాక్షినో లైన్ వేస్తున్నానన్నావు. ఎనీ ప్రోగ్రెస్?'' గిరిధర్‌ను అడిగాడు వినయ్.

''ఆమె పేరు విశాలాక్షి. ప్రస్తుతానికి విశాల అందాం. ఆమె బాగా

క్లోజ్ అయ్యాక విశాల్ అని పిలుస్తాను'' అన్నాడు గిరి.

''నువ్వెలాగైనా పిలుచుకో. ముందు విషయం చెప్పు'' అసహనంగా అన్నాడు హరీష్. ఇటువంటి విషయాలంటే అతనికి ఆసక్తి ఎక్కువ.

''విశాల మా ప్రక్కింట్లో ఉంటుంది. సన్నగా పొడుగ్గా ఉంటుంది. చూస్తున్నకొద్దీ చూడాలనిపించే అందం ఆమెది. సన్నగా ఉన్నా మంచి దేహ సౌందర్యం ఆమె అస్సెట్. ఆమె భర్త ఓ చిరుద్యోగి. సన్నగా, నల్లగా, విశాలకు ఏ విధంగానూ అతను సరిజోడీ కాదు. వాళ్ళకు యింకా పిల్లలు పుట్టలేదు''

''బాగుంది. మరి ఆమె ఉంటున్నది మీ ప్రక్కింట్లోనే కదా. అర్చనకు తెలియకుండా ఆమెని ఎలా చూడగలవు? మాట్లాడగలవు?'' హరీష్ ప్రశ్నించాడు.

''విశాల రోజూ మంచినీళ్ళకోసం మా ఇంటికి వస్తుంది. పేపరు చదువుతూ, మధ్య మధ్యలో ఆమెను చూస్తూ ఉంటాను. ఓసారి మా ఇంట్లో అందరూ ఊరికెళ్ళారు. ఆమె నీళ్ళు పడుతున్నంతసేపు నేను జోకులు వేసి నవ్వించాను. అప్పట్నుంచీ కాస్త క్లోజ్‌గా ఉంటూంది. ఇంకా అసలు విషయం మాట్లాడలేదు.

''ఎనీ వే ఐ విష్ యు ఆల్ ద బెస్ట్‌రా'' అన్నాడు వినయ్.

''రోహన్.. నువ్వు చెప్పు. మా అందరిలోకి అందగాడివి. నువ్వూ ఎవరినైనా లైన్ వేస్తున్నావా?'' అడిగాడు గిరిధర్.

''లేదురా. నాకా అవసరం లేదు. నేను నా జీవితంలో అత్యధికంగా ప్రేమించింది నా భార్యనే. ఆమెకు మోసం చెయ్యలేను. పైగా ఆమె వల్ల తృప్తిగా, సంతోషంగా ఉన్నాను''

''మేమూ మా భార్యలతో సంతోషంగానే ఉన్నాము. కాకపోతే జస్ట్ ఫర్ ఛేంజ్ అండ్ వెరైటీ. ఇంట్లో భార్య వండి పెడుతున్నా అప్పుడప్పుడూ హోటల్‌లో మనం తినడం లేదూ. అలాగే ఇదీను'' అన్నాడు వినయ్.

''హోటల్స్‌లో తింటున్నది మీరే కాదు మీ భార్యలు కూడా తింటున్నారు'' అన్నాడు రోహన్. వెంటనే వినయ్, గిరి మొఖాలు మాడ్చుకొన్నారు.

''సారీరా. మీ భార్యల్ని అవమానించాలని నేను అనలేదు. ఈ ఊరికి ఆ ఊరెంత దూరమో ఆ ఊరికి ఈ ఊరూ అంతే దూరమని చెప్తున్నాను. మన భార్యలు మన పట్ల సిన్సియర్‌గా వుండాలని మనం ఎలా అనుకుంటామో వాళ్లూ మన నుంచి ఆ సిన్సియారిటీని ఎక్స్‌పెక్ట్ చేస్తారు'' అన్నాడు రోహన్.

''వాణ్ణి కదపకండిరా. వాడసలే ఓ 'టీ టోటలర్'. కాసేపు వాడు మనతో అలా మాట్లాడాడంటే మనం కూడా వాడిలా ప్రవరాఖ్యులమైపోతాము'' అన్నాడు గిరి.

''నువ్వు చెప్పరా హరి. ఎనీ ఎక్స్‌ట్రా మారిటల్ రిలేషన్స్?'' వినయ్ హరిని అడిగాడు.

''ఇంకా అటువంటిదేం మొదలుపెట్టలేదు నేను'' అన్నాడు హరీష్.

''ఎవరైనా నీ మనసులో ఉన్నారా?''

''ప్రస్తుతానికి ఎవరూ లేరు''

''అబ్బ.. ఇంతసేపటికి ఓ శుభవార్త విన్నాను నేను'' అన్నాడు రోహన్ ఆనందంగా.

''ఇప్పుడు ఆనందగానే వుంటావు. నీకు అరవై ఏళ్లు వచ్చాక జీవితం ఎంత వృధాగా గడిపేశావో తెలుసుకొని బాధపడతావు. మమ్మల్ని తలచుకుని అసూయ పడతావు కూడా'' అన్నాడు గిరి.

''నాకు ఆ ఆలోచనే రాదు. ఎందుకంటే జీవితంలో సెక్స్ ఓ భాగమే. మనిషికి ఆనందాన్ని, అనుభూతిని ఇచ్చేవి ఎన్నో వున్నాయి. అయితే వాటి విలువ గుర్తించే మనసు మనకు ఉండాలి. ఉద్యోగంలో ప్రమోషన్లు, ఆఫీసులో మంచి పేరు, గుర్తింపు, పిల్లల చదువులు, వాళ్లు సాధించే విజయాలు, వాళ్ల పెళ్లిళ్లు, వాళ్ల పిల్లలతో ముద్దుముచ్చట్లు.. ఇవన్నీ మనకు ఎంతో ఆనందాన్నిచ్చే విషయాలు. ఇంకా సమయం, ఓపిక ఉంటే తోటివారికి సహాయం చేయడంలో కూడా ఎంతో ఆనందాన్ని పొందవచ్చు''

''ఇప్పుడు మేం చేస్తున్నది కూడా ఓ రకంగా తోటివారికి సహాయమే'' నవ్వుతూ అన్నాడు వినయ్.

''నేను తమాషాకు చెప్పడం లేదు. దయచేసి మీ మనసుల్లో ఆ ఆలోచనల్ని మానండి. హాయిగా ఉన్న సంసారాల్లో కలతలు తెచ్చుకుని కాపురాల్ని నాశనం చేసుకోకండి'' అన్నాడు అభ్యర్థనగా వినయ్, గిరి వైపు చూస్తూ. వాళ్లిద్దరూ ఏం మాట్లాడలేదు.

చీకటి పడుతూండడంతో లైట్లు వేశారు. చల్లగా గాలి వీస్తూంది. స్టీరియోలో మంద్రస్థాయిలో పాట వినపడుతోంది. కొంతసేపు ఆహ్లాదకరమైన

## కొత్త నిర్ణయం

**హాట్ హాట్ సీన్స్‌లో నటిస్తూ అటు తమిళం, ఇటు తెలుగు సినిమా ప్రేక్షకుల్ని అలరిస్తున్న సిమ్రాన్ ఈమధ్య తీసుకున్న నిర్ణయం ఆమె అభిమానులకు నిరాశను కలిగించింది. ఢిల్లీకి చెందిన వ్యాపారస్తుడ్ని త్వరలో వివాహమాడబోతున్న సిమ్రాన్. ఇకనుంచి తాను నటించే సినిమాల్లో విపరీతమైన ముద్దు సీన్స్‌కి స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. అంతేకాకుండా ఎక్స్‌పోజింగ్‌కి సాధ్యమైనంత దూరంగా ఉండాలని కూడా ఆమె యోచిస్తోంది. ఆమెతో సినిమాలు తీసే నిర్మాత, దర్శకులు సిమ్రాన్ నిర్ణయంతో అవాక్కయ్యారు. ముందు ముందు ఆమెకి కమర్షియల్ సినిమాల్లో ఛాన్స్‌లు ఇవ్వాలనుకునే నిర్మాతలు ఈ అంశాల్ని దృష్టిలో పెట్టుకుంటే మంచిదేమో!**



వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తూ మౌనంగానే ఉండిపోయారు.

కొంతసేపైన తర్వాత వినయ్-

''నువ్వు మరీ ఎక్కువ దూరం ఆలోచిస్తున్నావు రోహన్. మేం ఉమనైజర్స్ కాము. పెళ్ళయిన పద్నేళ్ళకు, అందుబాటులో ఉన్న ఒకే ఒక ఆడదాన్ని కోరుకుంటున్నాం'' అన్నాడు.

''పరాయి ఆడదాన్ని'' రోహన్ అన్నాడు ఆ పదాల్ని వత్తి పలుకుతూ.

''అవును. పరాయి ఆడదాన్నే. అదీ వాళ్ల ఇష్టంతోనే. దీనివల్ల మా కాపురాలే కూలుతాయనడం తెలివితక్కువతనం''

''జీవితాల్ని మార్చేయడానికి ఒక గంట చాలు, ఒక సంఘటన చాలు వినయ్. నువ్వు నర్మద అందగత్తె అంటున్నావు. కానీ నీ భార్య జ్యోతి కూడా అందగత్తే. ముఖ్యంగా నువ్వంటే ఎంతో ప్రేమ, నమ్మకం తనకి. మీ కుటుంబంతో ఉన్న పరిచయం, అనుబంధం వల్ల ఈ విషయం నాకు తెలుసు. నువ్వు పరాయి ఆడదానివైపు మొగ్గుచూపుతున్నావని తెలిస్తే జ్యోతి నిన్ను క్షమించదు. నిన్ను విడిచిపెట్టి పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయినా ఆశ్చర్యం లేదు. నర్మదతో కొంతకాలం నీకు హ్యాపీగానే ఉంటుంది. కూతురు కాస్త పెద్దయ్యాక నిన్ను రావద్దంటుంది తన వీక్‌నెస్ కూతురికి తెలియడం ఇష్టంలేక. పైగా ఆమెకు నీకంటే తన కూతురే ముఖ్యం. అది నాచురల్. అప్పుడు నీ గతేమవుతుందో ఆలోచించు. అటు జ్యోతి, ఇటు నర్మద ఇద్దరూ దూరమై జీవించాల్సి వస్తుంది. ఒక విషయం చెబుతాను వినండి. మగవాడికి ప్రతి రోజూ తన ప్రక్కన చోటిచ్చేది అతని భార్య మాత్రమే. ఈ నిజాన్ని తెలుసుకుంటే భార్య ఎంత విలువైనదో మీకు అర్థమవుతుంది'' అన్నాడు రోహన్.

వినయ్ సీరియస్‌గా అతడు చెప్పింది విన్నాడు. తిరిగి ఏం మాట్లాడలేదు. తర్వాత రోహన్ గిరి వైపు తిరిగి ''వీడికి చెప్పిందే నీకూ అన్వయిస్తుంది గిరీ. నీకు ఇంకో ప్రమాదముంది. అది విశాల భర్త రూపంలో. భర్త ఎంత సన్నగా, పీలగా ఉన్నా తన భార్య మరో వ్యక్తితో ఉండడం సహించలేడు. ఆ కోపం కసిగా మారి అతనికి ఎక్కడలేని తెగింపు వస్తుంది. అందువల్ల నీలో వున్న దురాలోచనల్ని తరిమెసెయ్. బంగారం లాంటి అర్చనకు ద్రోహం చెయ్యొద్దు'' అన్నాడు.

గిరి కూడా మౌనంగానే విన్నాడు. కాసేపటి తర్వాత-

''ఈ అందమైన సాయంత్రాన్ని పాడుచేశావురా రోహన్'' అన్నాడు.

''లేదురా. మనం నలుగురం కలిసి మరెన్నో అందమైన సాయంత్రాలు గడపాలనే ఇన్ని మాటలు మాట్లాడాను. ఒరేయ్... తృప్తికి మించిన సుఖం లేదు. తృప్తి లేకుంటే సుఖమే లేదు'' అన్నాడు ముగింపుగా.

''ఈరోజు వీడి ఉపన్యాసాల వల్ల తల వేడెక్కిపోయింది. చల్లగా కాస్త బీరు తాగుదాం'' అంటూ గిరి బేరర్‌ని పిలిచి ముగ్గురికి బీర్ ఆర్డరిస్తూ ''నువ్వు కూల్‌డ్రింక్ తాగుతావా?'' అని రోహన్‌ని అడిగాడు.

''ఎందుకు తాగను? నేను టీ టోటలర్‌ని కదా?'' అన్నాడు రోహన్ నవ్వుతూ. ముగ్గురూ నవ్వారు.

★ ★ ★

ఉదయం నాలుగు గంటలకు వినయ్‌కు మెలకువ వచ్చింది. లేచి కూర్చోబోయాడు. జ్యోతి తన చేతిని అతని మీద వేసి పడుకుని ఉండడంతో లేవలేకపోయాడు. మెల్లగా ఆమె చేతిని తీసి పక్కన పెట్టి లేచి కూర్చుని జ్యోతివైపు చూశాడు. ఆమె మంచి నిద్రలో వుంది. అందంగా, అమాయకంగా కనిపిస్తున్న ఆమెను చూస్తూ చాలాసేపు కూర్చుండిపోయాడు. అతనికి రోహన్ మాటలు గుర్తొచ్చాయి. 'తను జ్యోతికి ద్రోహం చేయడం న్యాయమా? ఒకవేళ జ్యోతి తనను వదలి వెళ్లిపోతే తను భరించగలడా? ప్రతి క్షణం తన గురించే ఆలోచిస్తూ, తనకేం కావాలో అమర్చిపెట్టే జ్యోతి లేకుంటే తను బ్రతకగలడా? రోహన్ చెప్పింది నిజం. తృప్తికి మించిన సుఖం మరొకటి లేదు. ఇక నర్మద గురించి ఆలోచించకుండా జ్యోతితో తృప్తిగా జీవనం సాగించాలి'' అనుకుంటూ జ్యోతి వైపు చూశాడు.

ఆమె కళ్లు తెరచుకుని అతనివైపే చూస్తోంది. వినయ్ తనవైపు చూడగానే ''సుప్రభాతం'' అంది నవ్వుతూ.

''సుప్రభాతం'' అన్నాడు తనూ నవ్వుతూ. జ్యోతిలాగే ఆమె నవ్వు కూడా అందంగా వుంటుంది అనుకున్నాడు.

''ఏమిటి ఆలోచిస్తున్నారు? నేను నిద్రలో మిమ్మల్ని డిస్టర్బ్ చేసానా? పాపం ఇంత తొందరగా లేచారు'' అని అడిగింది ప్రేమగా.

''లేదు'' అంటూ ఆమె ప్రక్కనే పడుకుని ఆప్యాయంగా ఆమె మీద

## లారా తమిళయాత్ర

**లారాదత్తా మిస్ యూనివర్స్ కిరీటం అందుకున్నాక తొలిసారిగా తమిళంలో నటించిన అరాచక్కి చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకి సిద్ధమవుతోంది. యాక్షన్ హీరో అర్జున్‌కి జంటగా నటించిన ఈ చిత్రం అటు క్లాస్‌తో పాటు ఇటు మాస్ ప్రేక్షకుల్ని కూడా అలరించేందుకు సిద్ధమవుతోంది, తమిళంలో హిట్ దర్శకుడైన మహారాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. హిందీలో బిజీగా ఉన్న లారా ఇప్పుడు ఈ చిత్రం కోసం కాల్షీట్లు ఇచ్చి త్వరితగతిన పూర్తిచేసేందుకు నిర్మాత, దర్శకులపైన వత్తిడి తెస్తోంది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోమని పెద్దలు చెప్పిన సూత్రాన్ని ఆమె తు.చ తప్పకుండా పాటిస్తున్నట్టుంది. తనకున్న గ్లామర్‌ని త్వరితంగా వినియోగించుకుని అవకాశాల్ని అందిపుచ్చుకుంటోంది. బెస్టాఫ్ లక్ లారా!**



చేయి వేసి 'నా మనసులోని డిస్టర్‌బెన్స్ తొలగిం చావు' అనుకుంటూ పడుకున్నాడు నిశ్చింతగా.

★ ★ ★

''హలో విశాలగారూ!''

''ఎవరు?'' కంగారుగా అడిగింది విశాల. అప్పుడే కరెంటు పోవడంతో వచ్చింది ఎవరో ఆమెకు కనిపించలేదు.

''నేనండీ.. మీ ఓనర్ని. సారీ మీ ఇంటి ఓనర్ని''

''గిరిధర్‌గారా?''

''అవును. నేను మీ ఇంటికి రావడం ఇష్టం లేదా ఏమిటి? నేను లోపల అడుగుపెట్టగానే లైటు ఆఫ్ చేసారు''

''అబ్బే అదేం కాదండీ.. కరెంటు పోయింది''

''మరి కాండిల్ వెలిగించకపోయారా?''

''ఏదీ ఇప్పుడే పోయింది, అంతలో మీరొచ్చారు. ఉండండి. కాండిల్ వెలిగించి తెస్తాను. అర్చన కూడా వచ్చిందా?''

''అర్చనా, పిల్లలూ సినిమాకెళ్లారు''

''మీరు వెళ్లలేదా?''

''నాకు ఇంటరెస్టు లేదు''

లోపలికి పోబోతున్న ఆమె ఎదురుగా ఉన్న గిరిధర్‌ని ఢీకొంది.

''అబ్బా'' నుదురు చేత్తో రాసుకుంటూ బాధగా అంది.

''అరె.. తగిలిందా? సోఫా ఎక్కడో నాకు కనిపించలేదు. మీకు దెబ్బలేం తగల్లేదు కదా'' చేతులు ముందుకు చాపుతూ అడిగాడు. అతని చేతులకు ఆమె ముఖం తగిలింది.

''నాకేం కాలేదు'' వెనక్కి జరిగి అంది.

అయితే అతని చేతులు ఆగలేదు. ముందుకెళ్లి ఆమెను స్పృశించసాగాయి.

''మా ఆయనొచ్చే వేళయింది, వదలండి''

''మీ ఆయన క్యాంపుకెళ్లాడు, ఆఫీసులో కనుక్కున్నాను'' అన్నాడు ఆమెను ఆక్రమించుకుంటూ.

పది నిమిషాల తర్వాత లేచి చీర సర్దుకుంటూ కిటికీ వైపుచూసి ఆశ్చర్యపోయింది.

''అరె.. అన్ని ఇళ్లలో కరెంటు సప్లయ్ వుంది''

''నేను వెళ్లి మన మెయిన్ ఆన్ చేస్తాను'' అంటూ తలుపు తెరచుకుని బయటకు నడిచాడు.

'తలుపెవరు వేశారు?' అనబోయిన ఆమె అతను చెప్పిన చివరి మాట అర్థమై ఆ ప్రశ్న వేయలేదు.

ఆ తర్వాత కొద్ది రోజులకు రోహన్‌కు ప్రమోషన్ వచ్చింది. కంపెనీ రూల్స్ ప్రకారం ప్రమోషన్ వస్తే రాష్ట్రం మారాలి. అందువల్ల అతన్ని ఇండోర్‌కు పోస్ట్ చేశారు. ముందు ఆఫీసులో రిపోర్టు చేసి, ఇల్లు చూసుకుని తర్వాత ఫ్యామిలీని కూడా షిఫ్ట్ చేశాడు. అప్పుడప్పుడు స్నేహితులతో ఫోన్‌లో మాట్లాడినా ఎస్‌టిడి కనుక క్షేమసమాచారాలు అడిగి పెట్టేసేవాడు.

ఆరు నెలల తర్వాత ఫ్యామిలీతో తిరుమలకు బయలుదేరాడు. హరీష్‌కు ఫోన్ చేసి తను తిరుమలకు వస్తున్న విషయం చెప్పి, తిరుగు ప్రయాణంలో నెల్లూరు రైల్వే స్టేషనులో తనను కలవమని చెప్పాడు. వినయ్, గిరిధర్‌లకు కూడా విషయం చెప్పమని వాళ్లనూ స్టేషనుకు రమ్మనమని చెప్పాడు.

నెల్లూరులో ట్రైను ఆగగానే తన మిత్రుల కోసం ఆత్రంగా చూసిన రోహన్‌కు హరీష్, అతని కుటుంబసభ్యులు కనిపించారు. కాసేపు అందరూ ఆనందంగా మాట్లాడుకున్నారు.

''ఎలా వుంది ఇండోర్?'' హరీష్ అడిగాడు.

''నాకు నచ్చలేదు. మన నెల్లూరులా లేదు'' అన్నాడు రోహన్. తర్వాత హరీష్‌ను దూరంగా పిలుచుకుని వెళ్లి-

''వినయ్, గిరి ఎలా వున్నారు? వాళ్లు స్టేషన్‌కు రాలేదేం?'' అని అడిగాడు రోహన్.

''వినయ్ ఊళ్లో లేడు. క్యాంపుకెళ్లాడు''

''కొంపదీసి నర్మదతో కాదు కదా?'' అంటూ నవ్వాడు రోహన్.

''కాదు. వాడు మారిపోయాడు. నర్మద విషయం మరిచిపోయి హాయిగా వుంటున్నాడు. ఈ మార్పుకి కారణం నువ్వే అని, నువ్వు చేసిన మేలు జన్మలో మరచిపోనని నాతో అన్నాడు చాలా సార్లు''

రోహన్‌కు ఎంతో సంతోషం వేసింది.

''నా మాటలు వాడిలో మంచి మార్పుకి కారణమైనందుకు నాకెంతో సంతోషంగా వుందిరా'' అన్నాడు హరీష్‌తో. తర్వాత-

''మరి గిరి విషయం ఏమిటి? వాడు విశాలను మరచిపోయాడా?'' అని అడిగాడు.

''లేదు. ఆమెతో చనువు పెంచుకుని చాలా దూరం వెళ్లాడు. విషయం తెలిసిన అర్చన అతడ్ని వదలి వెళ్లిపోయింది. విశాల తన ముందే వీడితో చనువుగా ప్రవర్తించడం చూడలేని ఆమె భర్త విశాలను చంపి వీణ్ణే ఇరికించాడు. ప్రస్తుతం గిరి జైల్లో వున్నాడు''

రోహన్ షాక్ తిన్నట్టు నిల్చుండిపోయాడు. గిరి అటువంటి పరిస్థితి తెచ్చుకుంటాడని అతనేనాడూ అనుకోలేదు.

''ఆరోజు నువ్వు ఊహించి చెప్పినవన్నీ గిరి విషయంలో జరిగాయి. నీ మాటలు విని వినయ్ కళ్లు తెరిచాడు. వీడి కళ్లు కామంతో కూరుకుపోయాయి. అయినా స్నేహితుడిగా నా ప్రయత్నాలు చేస్తున్నాను వాడిని దీన్నుంచి బయటపడెయ్యడానికి'' ఇంతలో గార్డ్ విజిల్ ఊదాడు.

''సరే నేను వస్తాను. వాళ్లిద్దరినీ అడిగానని చెప్పు'' అన్నాడు రోహన్ ట్రైను వైపు అడుగులు వేస్తూ.

''ఒరేయ్ రోహన్. ఆరోజు నీ మనసులో ఎవరైనా ఉన్నారా అని వినయ్ అడిగితే ఎవరూ లేరని అబద్ధం చెప్పాను. కానీ నిజానికి నా కొలీగ్ గీతకు దగ్గరవాలని ప్రయత్నిస్తూండేవాడిని. నీ మాటలు నాలో భయాన్ని కలిగించాయి. ఆరోజు నుంచే గీత గురించి ఆలోచించడం మానుకున్నాను. ఈరోజు వినయ్‌లా సంతోషంగా ఉన్నానంటే కారణం నువ్వే. యూ ఆర్ మై రియల్ ఫ్రెండ్'' అన్నాడు హరీష్ రోహన్ చెయ్యి గట్టిగా నొక్కుతూ.

''నిజానికి ఆరోజు నేను కాస్త ఎక్కువగానే భయపెట్టాను. గిరి విషయంలో నేను ఊహించి చెప్పినట్టే జరిగింది కానీ మీ ఇద్దరి విషయంలో అలా జరగకపోయి కూడా వుండొచ్చు. వినయ్ అతిగా ప్రవర్తిస్తే నర్మద వాడి చెంప పగలకొట్టి వుండొచ్చు. నువ్వు గీతతో చనువు ప్రదర్శిస్తే తనకు అలాంటి ఉద్దేశం లేదని, జస్ట్ ఓ ఫ్రెండ్‌లా నిన్ను ట్రీట్ చేసానని నీతో చెప్పి ఉండేదేమో. ఎందుకంటే విశాల లాంటి ఆడవాళ్లు కొంతమందే ఉంటారు. అయినా కీడెంచి మేలెంచమంటారు కనుక, వీళ్లు తలపెట్టింది మంచిపని కాదు కనుక నేనలా మాట్లాడాను. మనమంతా చిక్కుల్లో పడకుండా హాయిగా ఉండాలనే నా కోరిక''

ట్రైను వేగం అందుకుంది. రోహన్ తలుపు దగ్గరే నిలబడి హరీష్ వైపు చూస్తూ చేయి ఊపసాగాడు.

☆

